క్లుప్తంగా

ప్రారంభమైన ప్రతిష్ఠాపన

కుంటాల: మండలంలోని ఓలా గ్రామంలో శ్రీ వీరాంజనేయ, రేణుకఎల్లమ్మ, పెద్దమ్మతల్లి రుద్ర ప్రతిష్ఠాపన మహోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. వేద పండితుడు శ్రీ భగవాన్ జోషి ఆధ్వర్యంలో ఉదయం వేద పఠనం, స్వస్తిహవచనం, గణేశారాధన, కౌతుక బంధనం, స్థంప్రోక్షణ, యాగ మండప ప్రవేశం, మండపారాధన, అగ్నిప్రతిష్ఠ, దేవత మూల మంత్ర హవనం, మహాస్నపనం, జలాధివాసం, హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టారు.

రోడ్లపై తోపుడుబండ్లు వద్దు



స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

నిర్మల్‌ఖిల్లా: వాహనదారులు, పాదచారులకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తే తోపుడుబండ్ల యజమానులపై చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై దేవేందర్ హెచ్చరించారు. బుధవారం సిబ్బందితో కలిసి జిల్లాకేంద్రంలోని కూరగాయల మార్కెట్‌లో రోడ్డును ఆక్రమించి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే తోపుడుబండ్లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

బాధిత కుటుంబానికి సాయం



సాయం అందిస్తున్న స్నేహితులు

సోన్: మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో గైని రాజన్న–గంగవ్వ దంపతుల పెద్ద కుమారుడు రాజేశ్వర్ (29), మూడో కుమారుడు గణేశ్(24) అనారోగ్యంతో నాలుగు నెలల వ్యవధిలో ఇద్దరు మరణించారు. బుధవారం బాధిత కుటుంబసభ్యులను రాజేశ్వర్‌తో కలిసి వెల్మల్‌బొప్పారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 2009–10లో పదో తరగతి చదివిన అతడి మిత్రులు పరామర్శించారు. అనంతరం వారికి తమ వంతు సాయంగా రూ.21,200 అందించారు. శ్రీనివాస్, రాము, రాకేశ్, సాగర్, నితిన్ తదితరులు ఉన్నారు.

కేంద్ర పథకాలు వివరించాలి

కుభీర్: వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్ అన్నారు. బుధవారం కుభీర్‌లోని పంచాయతీ కార్యాలయం వద్ద సంకల్ప్ యాత్రపై సభ నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు నిధుల, ఉజ్వల పథకం, సబ్సిడీపై ఎరువుల పంపిణీ కార్యక్రమాలను ప్రొజెక్టర్‌పై వీక్షించారు. సర్పంచ్ మీరా, శివరాం, బీజేపీ నాయకులు దత్తాత్రి, అభిశేఖర్, నాగేశ్ తదితరులు ఉన్నారు.

మౌలిక వసతులపై సర్వే

ఖానాపూర్: కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని ఆదివాసీ కొలాం గిరిజన గ్రామాల్లో అధికారులు సర్వే నిర్వహిస్తున్నారు. బుధవారం అడవిసారంగాపూర్ పంచాయతీ పరిధిలోని రాజులమడుగులో పంచాయతీ కార్యదర్శి గంగాదేవి, ఫీల్డ్ అసిస్టెంట్ రమాదేవి సర్వే చేశారు. రోడ్లు, తాగునీరు, విద్య, వైద్యం వంటి వివరాలను నమోదు చేసుకుంటున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. జంగుబాయి, లింగు, సోనేరావు, మారుతి, గణేశ్ ఉన్నారు.

రాములోరి అక్షింతలు పంపిణీ

కుభీర్: మండల కేంద్రంలో బుధవారం శ్రీరామ తీర్థట్రస్ట్ ఆధ్వర్యంలో సభ్యులు ఇంటింటా అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. కరపత్రంతోపాటు మందిరం నిర్మాణ చిత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు అడేపు శ్రీనివాస్, ట్రస్ట్ సభ్యులు హన్మాడ్లు, శ్రీనివాస్, వాసుదేవ్, హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

నర్సాపూర్(జి): మండలకేంద్రంలో అయోధ్య శ్రీ రాముని అక్షింతలను బుధవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ ఖండ కార్యవాహ దర్శనం సుధాకర్, నరేందర్, ప్రవీణ్, సుభాశ్, గంగారెడ్డి, రాంనాథ్, విఠల్‌రెడ్డి, గంగారాం, నర్సయ్య పాల్గొన్నారు.

క్షేత్ర పర్యటనలో విద్యార్థులు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని సహకార జూనియర్ కళాశాల విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనకు వెళ్లారు. ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న బైపీసీ విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యాపకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో తిర్పెల్లి పరిసరాల్లోని తోటలకు వెళ్లారు. ప్రయోగ పరీక్షల నేపథ్యంలో 25 రకాల మొక్కలపై అవగాహన కల్పించారు. అధ్యాపకుడు చందు, సిబ్బంది భాస్కర్, ప్రశాంత్ ఉన్నారు.

పాఠశాలకు పంపించండి

భైంసారూరల్: విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్ అన్నారు. బుధవారం మండలంలోని దేగాం, వాలేగాం గ్రామాల్లో ఇంటింటా తిరుగుతూ పాఠశాలకు గైర్హాజరవుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, బాజారెడ్డి, తదితరులు ఉన్నారు.

సావిత్రీబాయి పూలేకు నివాళి

- పాఠశాలలు, కళాశాలల్లో మహనీయురాలి జయంతి



నిర్మల్ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో..



సోన్: పాక్‌పట్ల పాఠశాలలో నివాళులర్పించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు

నిర్మల్‌టౌన్: సావిత్రీబాయి పూలే చూపిన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ ఉప్పు కృష్ణంరాజు అన్నారు. బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని బీసీ సంఘం సంక్షేమ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోకన్వీనర్లు అశోక్ చారి, సిరికొండ రమేశ్, కిషన్, ఎంబడి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మల్‌రూరల్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే 193వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ జె.భీమారావు, అజయ్, నాగేశ్వర్, పవన్, ఉమేష్, దిలీప్, రంజిత్, శ్రీనివాస్ పాల్గొన్నారు..

నిర్మల్‌ఖిల్లా: జిల్లా కేంద్రంలోని సోఫీనగర్ గురుకుల విద్యాలయంలో విద్యార్థులు సావిత్రీబాయి పూలే జీవితం నాటకం, నృత్య రూపకం ద్వారా వివరించారు. ప్రిన్సిపాల్ గంగాశంకర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

తానూరు: మండలంలోని ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు నరేందర్, భూమన్నయాదవ్, సుదర్శన్, గంగారాణి, సుజాతదేవి తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని రాచాపూర్ జ్యోతి బాపూలే గురుకులం(బాలురు)లో సావిత్రీ బాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని రాహుల్‌నగర్ మైత్రేయ బుద్ధవిహార్‌లో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా భైంసా అధ్యక్షులు ప్రసంజిత్‌హేమ్లే, ఏక్‌నాథ్, గణేష్ హేమ్లె, బౌద్ధ ఉపాసకులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ మేధ హైస్కూల్‌లో పూలే జయంతి నిర్వహించారు. సందీప్ పాటిల్, జాదవ్ పుండలిక్‌రావు పాటిల్, ప్రేమానంద్ పాటిల్ పాల్గొన్నారు.



నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..



నిర్మల్‌లోని సోఫినగర్ గురుకులంలో..

కుంటాల: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, శాంతినికేతన్ పాఠశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి నివాళులర్పించారు. హెచ్‌ఎంలు రతన్‌కుమార్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో..

ముధోల్: మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. సర్పంచ్ రాజేందర్, ఉపసర్పంచ్ సంజీవ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ పాఠశాల ఆవరణలో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు. హెచ్‌ఎం నరేందర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అంజయ్య, ప్రకాశ్, శంకర్ తదితరులు ఉన్నారు.

నిర్మల్‌చైన్‌గేట్: సావిత్రీబాయిపూలే యువతకు ఆదర్శమని కావేరి గ్రంథాలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ పోలీస్ భీమేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ కావేరి గ్రంథాలయంలో వారి చిత్రపటానికి నివాళులర్పించారు. లైబ్రేరియన్ దీపక్‌రెడ్డి, సహా లైబ్రేరియన్ రాజమణి, ప్రకాష్, సుమలత, సునీత, రాజు, స్వామి, గాయత్రి, ఆకాష్ పాల్గొన్నారు.

సోన్: మండలంలోని పాక్‌పట్ల, లెఫ్ట్‌పోచంపాడ్ సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల, సోన్ ఉన్నత పాఠశాలలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఆరాధన, సరస్వతి, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

భైంసారూరల్: మండలంలోని తిమ్మాపూర్‌లో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రీబాయిపూలే జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో మిర్జాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ చాకెటి లస్మన్న, ఎంపీటీసీ అశోక్, నాయకులు శేఖర్, గౌతం, సాయిలు, సుమన్, యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



భైంసారూరల్: పూలమాల వేస్తున్న నాయకులు



భైంసాటౌన్: రాహుల్‌నగర్ బుద్ధవిహార్‌లో..



నిర్మల్‌లోని కావేరి గ్రంథాలయంలో



తానూర్: ఎల్విలో ఉపాధ్యాయులకు సన్మానం



కుంటాల ఉన్నత పాఠశాలలో..



లక్ష్మణచాంద: రాచాపూర్ గురుకులంలో..

ఈరోజు

చెక్కులు పంపిణీ

ఖానాపూర్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం ఉదయం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు చేతుల మీదుగా కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ పరిమల్ భౌమిక్ ఓ ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు కార్యాలయానికి వచ్చి చెక్కులు తీసుకోవాలని వారు సూచించారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిర్మల్‌చైన్‌గేట్: పట్టణంలోని దివ్యగార్డెన్‌లోని 11 కేవీ ఫీడర్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో దివ్యనగర్, ఏఎన్‌రెడ్డి కాలనీ, దత్తాద్రినగర్ ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రవి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తామని వినియోగదారులు గుర్తించి సహకరించాలని కోరారు.

క్యాంపు కార్యాలయం ప్రారంభం

ముధోల్: నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ పోలీస్‌స్టేషన్ పక్కన గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభించనున్నట్లు బీజేపీ మండల ఇన్‌చార్జి తాటివార్ రమేశ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం ఏడు గంటలకు ఎమ్మెల్యే రామారావ్ పటేల్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

'మంత్రి వర్గంలోకి తీసుకోవాలి'

ఖానాపూర్: తెలంగాణ ఉద్యమంలో పోరాడిన కాంగ్రెస్ నాయకుడు అద్దంకి దయాకర్‌కు రాష్ట్ర ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వాలని అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాసమల్ల అశోక్, మాల మహానాడు జిల్లా కన్వీనర్ నేతశ్యాం అన్నారు. బుధవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ మేస సతీశ్, మండలాధ్యక్షుడు సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజాపాలన'కు దరఖాస్తుల వెల్లువ

ముధోల్: మండలంలోని వడ్తాల, రువ్వి, చింతకుంట గ్రామాల్లో బుధవారం అధికారులు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్, కుంటాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలను భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ గజ్జారాం యాదవ్, ప్రత్యేకాధికారి మసార్‌రావు, తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్‌ఖాన్, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంపీవో రహీం పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని సేవాలాల్‌తండా, రాయపూర్‌కాండ్లీ, బిలోలి గ్రామాల్లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎంపీడీవో సోలమాన్‌రాజ్, తహసీల్దార్ మోతీరాం, ఇన్‌చార్జి ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డి, ఎస్సై సాయికుమార్ పాల్గొన్నారు.

ఖానాపూర్: ప్రజాపాలనలో భాగంగా మండల్యాప్తంగా ఐదోరోజు 1962 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని సింగాపూర్‌లో 304, బావాపూర్(ఆర్)లో 200, పాతతర్లపాడ్‌లో 229, ఇక్బాల్‌పూర్ 171, గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ పరిమళ భౌమిక్, ఎంపీడీవో మల్లేశం తెలిపారు. పట్టణంలోని 9వ వార్డులో 555, పదో వార్డులో 421, మున్సిపల్ కార్యాలయంలో 82 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నాయకులు మోహిద్, అంకం రాజేందర్, సునందశేఖర్, రామకృష్ణ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

మామడ: మండలంలోని జగదాంబదేవితాండలో బుధవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో రమేశ్, జెడ్పీటీసీ సోనియా, ఐకేపీ ఏపీఎం అరుణ ఉన్నారు.

సారంగపూర్: మండలంలోని అడెల్లి, మహవీర్‌తండా, ఆలూరు, బోరిగాంలో దరఖాస్తుల స్వీకరణను ప్రత్యేకాధికారి గంగాధరయ్య, తహసీల్దార్ శ్రీదేవి పరిశీలించారు. ఇన్‌చార్జి ఎంపీపీ రాధ, ఎంపీడీఓ సరోజ, ఎంపీవో తిరుపతిరెడ్డి, తదితరులున్నారు.

అదనపు కలెక్టర్ తనిఖీ

లక్ష్మణచాంద: మల్లాపూర్, నర్సాపూర్, తిర్పెల్లి గ్రామాల్లో ప్రజాపాలన కొనసాగింది. మల్లాపూర్‌లో కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ కిశోర్‌కుమార్ తనిఖీ చేశారు. తిర్పెల్లిలో 100, నర్సాపూర్‌లో 404, మల్లాపూర్‌లో 682 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో శేఖర్ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి శ్యామ్‌రావు, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శేఖర్, జెడ్పీటీసీ సభ్యుడు రాజేశ్వర్, ఆర్‌ఐ దేవిక, డీటీ గంగాధర్, ఏవో ప్రవీణ్, సర్పంచులు పాల్గొన్నారు.



ముధోల్: రువ్విలో స్వీకరిస్తున్న అధికారులు



సారంగపూర్: బోరిగాంలో దరఖాస్తుల స్వీకరణ



మామడ: దరఖాస్తు తీసుకుంటున్న అధికారులు



లక్ష్మణచాంద: మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

బసవేశ్వరుడి అడుగుజాడల్లో నడవాలి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావ్‌పటేల్

ముధోల్: కులమతాలకు అతీతంగా సమాజ అభివృద్ధికి కృషి చేసిన బసవేశ్వరుడి అడుగుజాడల్లో అందరూ నడవాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావ్ పటేల్ అన్నారు. బుధవారం మండలంలోని విఠోలి గ్రామంలో వీరశైవలింగాయత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బసవేశ్వరుడి విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మనుషులంతా ఒక్కటేనని.. శివుడే సత్యం నిత్యం అని నమ్మిన సిద్ధాంతకర్త అని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మోహన్‌రావుపాటిల్, సర్పంచ్ సత్తయ్యగౌడ్, వీరశైవలింగాయత్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



విగ్రహావిష్కరణలో ఎమ్మెల్యే రామారావ్, నేతలు

టీయూటీఎఫ్ ఆధ్వర్యంలో నివాళి

నిర్మల్‌రూరల్: తెలంగాణ ఐక్య ఫెడరేషన్ (టీయూటీఎఫ్) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఆ సంఘ కార్యాలయంలో బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మురళీమనోహర్‌రెడ్డి మాట్లాడారు.

స్వామిరెడ్డికి నివాళి..

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయమే పోరాడిన టీయూటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు స్వామిరెడ్డి సార్ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఎ.లక్ష్మీప్రసాద్ రెడ్డి, తొడిశెట్టి రవికాంత్, జిల్లా కోశాధికారి ధర్మరాజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చొక్కారావు, జిల్లా కార్యదర్శి వీర్పాపాటిల్, శివప్రసాద్, ముత్తన్న, జాదవ్ బలిరాం, నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



స్వామిరెడ్డి చిత్రపటానికి ఉపాధ్యాయుల నివాళి

దరఖాస్తుదారులకు ఇబ్బంది రానీయొద్దు

- నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

లక్ష్మణచాంద: ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకునే ప్రజలకు ఇబ్బంది రానీయొద్దని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని నర్సాపూర్ ప్రజాపాలనలో ఎమ్మెల్యే పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. రేషన్‌కార్డుల దరఖాస్తు కోసం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. బాబాపూర్‌లో శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ విగ్రహాల ప్రతిష్ఠాపన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొనగా.. పూర్ణాహుతితో స్వాగతం పలికారు. అంతకుముందు శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లా ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీపీ అడ్వాల పద్మ, సర్పంచ్‌లు లలిత, శ్రీవిద్య, తహసీల్దార్ శ్రీలత, ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సోన్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

సోన్: మండల కేంద్రంతోపాటు పాక్‌పట్ల గ్రామాల్లో ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, ఎంపీపీ మానసరెడ్డితో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఐదు గ్యారంటీలకు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అంతకుముందు ఎమ్మెల్యేను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్‌రెడ్డి, తహసీల్దార్ శివరాజ్, ఏఈ శ్రీనివాస్, ఏఈఓ అశోక్ కుమార్, సర్పంచ్‌లు గంగారెడ్డి, వినోద్‌కుమార్, కృష్ణప్రసాద్‌రెడ్డి, రాజేశ్వర్, హరీశ్‌రెడ్డి, రాజేశ్వర్, హైమద్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

సోన్ మండలంలోని న్యూబొప్పారంలో మాజీ సర్పంచ్ భూమారెడ్డి తల్లి కిష్టవ్వ(95), లోలం మహిపాల్ తండ్రి భూమయ్య(58) మరణించారు. బుధవారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. వారి వెంట ముత్యం రెడ్డి, మాజీ ఎంపీపీ గంగన్న, ఎంపీటీసీ నాగయ్య, నారాయణరెడ్డి, సాయన్న, తదితరులు ఉన్నారు.



లోకేశ్వరంలో పొలం దున్నుతున్న రైతు



వట్టోలిలో నారు వేస్తున్న రైతు



ధర్మోరలో నాటు వేస్తున్న మహిళలు



ధర్మోరలో పగటిబువ్వ తింటూ..



నారు తీసున్న మహిళలు

జోరుగా వరి నాట్లు


యాసంగి వరినాట్లు జోరందుకున్నాయి. ఈసారి వర్షాలు సమృద్ధిగా కురువడంతో భూగర్భజలాలు పెరిగాయి. దీంతో లోకేశ్వరం మండలంలో బావులతోపాటు కుంటలు, చెరువుల కింద సాగు పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పటికే పొలం దున్నడం, నాటు వేయడం వంటి పనుల్లో రైతులు, మహిళా కూలీలు నిమగ్నమయ్యారు. ఆ దృశ్యాలివీ. – లోకేశ్వరం

అపరిచితులు ఫోన్ చేస్తే వివరాలు చెప్పొద్దు

నిర్మల్‌ఖిల్లా: ప్రస్తుతం సైబర్ నేరాలు ఎక్కువయ్యాయని.. అపరిచితులు ఫోన్ చేస్తే బ్యాంకు వివరాలు, ఓటీపీలు చెప్పవద్దని నిర్మల్ సైబర్ క్రైమ్ విభాగం ఎస్సై పి.రవికుమార్ సూచించారు. 'సైబర్ జాగృక్త దివస్'ను పురస్కరించుకుని బుధవారం జిల్లాకేంద్రంలోని విన్నర్ పాఠశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుర్తు తెలియని నంబర్ల నుంచి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దన్నారు. సామాజిక మాధ్యమాల్లోనూ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు పోస్టు చేయొద్దని సూచించారు. సైబర్ మోసాల బారిన పడితే 1930కి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఖానాపూర్: ప్రతి ఒక్కరూ పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మిషన్ శక్తి కోఆర్డినేటర్ సవిత అన్నారు. బుధవారం మండలంలోని సుర్జాపూర్‌లో ఐసీడీఎస్, మిషన్‌శక్తి ఆధ్వర్యంలో రక్తహీనతపై బాలికలు, మహిళలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. గర్భిణులు ప్రసవ సమయానికి 12 గ్రాముల హిమోగ్లోబిన్ కలిగి ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో రోజు ఓ పూట భోజనం చేయాలని సూచించారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, హెల్త్ సూపర్‌వైజర్ సుజాత, ఏఎన్ఎం యోత్స్నా, హరీశ్, శంకర్ ఉన్నారు.



మాట్లాడుతున్న కోఆర్డినేటర్ సవిత

సన్మానం

లోకేశ్వరం: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇన్‌చార్జి ఎంపీపీ మామిడి నారాయణ్‌రెడ్డిని ఆర్మూర్ ఎక్సైజ్ ఎస్సై గంగాధర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధికారి భూమారావు, పలువురు నాయకులు ఉన్నారు.